ఎస్సీలను విభజించేందుకు కుట్రలు

జనాభా ప్రకారం రిజర్వేషన్లకు వ్యతిరేకం.. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తేతెలంగాణ): 'రాష్ట్రంలో ఎస్సీలను విభజించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' అని చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. కులవివక్ష లేదని ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం ఆక్షేపణీయమని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా ధర్మాసనం తీర్పునివ్వడం శోచనీయమని చెప్పారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలోని 30 లక్షల మంది మాలల ఐక్యత, ఆత్మగౌరవాన్ని చాటేందుకే డిసెంబర్ 1న సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సభను ఎవరికీ వ్యతిరేకంగా నిర్వహించడంలేదని, కొందరు మాత్రం ఎందుకు భయపడుతున్నారో అర్థంకావడంలేదని చెప్పారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ సభ ద్వారా తీసుకెళ్తామని పేర్కొన్నారు. దళితులకందిన ఫలాలన్నీ మాలలే అనుభవిస్తున్నారని కొందరు అభాండాలు వేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు ఛైర్మన్ చిన్నయ్య, నాయకులు సర్వయ్య, మల్లయ్య, మందా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రజిస్ట్రీ సం. డీ.ఎల్. 33004/99 REGD. NO. D. L.-33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

సీ.జీ.-డీ.ఎల్.-అ.-25112024-258886
సిజి-డిఎల్-ఇ.-25112024-258886

असाधारण
విశేష సంచిక
भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
పార్ట్ II సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii)
प्राधिकार से प्रकाशित
అధికార ప్రచురణ

सं. 4623] नई दिल्ली, शुक्रवार, नवम्बर 22, 2024/ अग्रहायण 1, 1946
No.4623] న్యూ ఢిల్లీ, శుక్రవారం, నవంబర్ 22, 2024/అగ్రహాయణ 1, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన

న్యూ ఢిల్లీ, 22 నవంబర్, 2024

S.O. 5012 (E)- జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (తరువాత చట్టం అని సూచించబడుతుంది)లోని సెక్షన్ 3A లోని సబ్ సెక్షన్ (1) క్రింద జారీ చేసిన జారీకి సంబంధించిన ప్రణాళిక, సర్వే, సెక్షన్-II, సెక్షన్-V, సబ్ సెక్షన్ (1)లో ప్రకటించబడిన రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం S.O. 2096 (E) తేదీ 20-06-2024 యొక్క ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ముదిమాణిక్యం జంక్షన్ వద్ద 9 మీ 124.900 నుండి 9 మీ 160.113 (ముదిమాణిక్యం సెక్షన్) వరకు భూమి వస్తువులతో NH 63 యొక్క విస్తరణ (బోలారం బేగంపేట/బోలారం-జహీరాబాద్ ఎలిగేటెడ్ రోడ్), నిర్మల్, ఎంపీఆదిలాబాద్ మరియు అవసరమైన పనుల కోసం సవరణ ప్రకటనను అనుబంధ షెడ్యూల్‌లో నిర్దిష్ట భూమి సేకరణకు వారి పత్రికలు ప్రకటించినది.

సవరణ నోటిఫికేషన్ ప్రభావంతో సవరణ చట్టంలోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (1) క్రింద నేడు 14 జూలై, 2024న "మన తెలంగాణ" అలాగే జనప్రియ మరియు "ది హిందూ" ఇంగ్లీషు జనప్రియలలో ప్రచురించబడింది.

అభ్యంతరాల నిమిత్తం కాలవ్యవధిలో సెక్షన్ 3 సి క్రింద సమర్థ ప్రాధికారికి ఎవరూ అభ్యంతరాలు అందలేదు.

సవరణ చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (1)లో అందించిన ఏ సమర్థ ప్రాధికారం ఎలా మేనేజర్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక చేయాలి.

అందువలన, ఇప్పుడు సమర్థ ప్రాధికారి యొక్క సవరణ నివేదిక అందిన తరువాత సవరణ చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించు నుండి పైన తెలిపిన ఎద్దేశ్యం కొరకు సవరణ షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతూ ప్రకటిస్తోంది.

సవరణ ప్రకటన సవరణ చట్టంలోని సెక్షన్ 3D క్రింద అవసరమైన విధంగా భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్ II, సెం.4623 న్యూ ఢిల్లీ, శుక్రవారం, నవంబర్ 22, 2024లో ప్రచురించబడింది.

తరువాత, సవరణ చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (2)లో అందించిన అధికారుల అధికారిక రాజ పత్రంలో ఈ నోటిఫికేషన్ ప్రచురణను సవరణ షెడ్యూల్‌లో పేర్కొనబడిన సవరణ భూమి కాబట్టు రుణ భారాలు ఏవీ లేకుండా ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించాలని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతూ ప్రకటన స్తోంది.

అందువలన, ఇప్పుడు సెక్షన్ 3Dలోని సబ్-సెక్షన్ (2)లో అందించిన సమర్థ ప్రాధికారి ఈ నోటిఫికేషన్ ప్రచురణపై అన్ని భూ సేకరణ కారణం కారణం **నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా** అధికారం మరియు సమర్థ ప్రాధికారి, భూసేకరణ మండిల్యాల జిల్లా, మండిల్యాల వారి కార్యాలయములో ఏ అభ్యంతరం స్వీకరించిన ప్రచురణ తేదీ నుండి 15.12.2024న సా. 5.00 గం. వరకు 15 రోజుల కాల వ్యవధిలోగా సవరణ భూమిలో అర్హులైన వ్యక్తులెవరికైనా నష్టపరిహారం చెల్లించిన తరువాత సవరణ భూమిని సేకరించినట్లయితే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరినీ వారి క్లెయిమ్‌లు దాఖలు చేయమని సమర్థ ప్రాధికారి అందుబాటులోకి తెస్తోంది.

సవరణ భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ సవరణ భూమిలో వారి సంబంధిత ప్రయోజనాన్ని వెల్లడించడం ద్వారా సవరణ ఎస్టేట్‌లో కలుపుట తేదీన భూ సేకరణ కొరకు **కమర్షియల్ అధికారి మరియు సమర్థ ప్రాధికారి (CALA) NHAI, మండిల్యాల జిల్లా, మండిల్యాల (NH 63)** సమక్షంలో వారి భూములను సమర్పించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలతో స్వయంగా లేదా మరియు లేదా సరైన ప్రాతినిధ్యం ద్వారా హాజరు అవుతారని అభ్యర్థించారు.

తెలంగాణ				జిల్లా : మంచిర్యాల
క్ర. సం.	మండలాల పేరు	గ్రామాల పేరు	నివాసం తేదీ & సమయం	నివాస ప్రదేశం
1	మందమర్రి	కాకతీయ	16.12.2024 & 17.12.2024 @ 11.00 A.M to 03.00 PM	తహసీల్దార్ వారి కార్యాలయం, మందమర్రి
2		తిమ్మాపూర్		
3	మంచిర్యాల	మంచిర్యాల	18.12.2024 @ 11.00 A.M to 03.00 PM	తహసీల్దార్ వారి కార్యాలయం, మంచిర్యాల
4	లక్షెట్టిపేట	మోదెల	19.12.2024 @ 11.00 A.M to 03.00 PM	తహసీల్దార్ వారి కార్యాలయం, లక్షెట్టిపేట
5		బుద్దపల్లి		
6		గుడిపల్లి		
7		చెన్నూరు		
8		మున్నూరు		
9		గుల్లపేట	20.12.2024 @ 11.00 A.M to 03.00 PM	
10	జైపూర్	పుష్కరపల్లి	21.12.2024 @ 11.00 A.M to 03.00 PM	తహసీల్దార్ వారి కార్యాలయం, జైపూర్
11		పాపన్నపేట		
12		కర్రెపల్లి		
13		కిష్టంపేట	23.12.2024 @ 11.00 A.M to 03.00 PM	
14		గుడిపేట	24.12.2024 @ 11.00 A.M to 03.00 PM	
15		కుందారం	27.12.2024 & 28.12.2024 @ 11.00 A.M to 03.00 PM	
16		పౌనూర్		
17		నీలాల		

పైన పేర్కొన్నవారు సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (2)లో పేర్కొన్న భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ (గ్రామం/గ్రామాలు మరియు ప్రయోజనం గల ఇతర వ్యక్తులు) సవరణ భూమిలో (పాలు చెట్లు, భూమి ఎరియా, బావులు అభివృద్ధి చేసిన ఇతర బిల్డింగ్‌లు ఉదా: కట్టడాలు/షెడ్డు మొదలైనవి) మరియు సంబంధిత వివరాలతో సవరణ భూమిలో సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేయడం వారి క్లెయిమ్‌లను దాఖలు చేయాల్సిందిగా ఇందుమూలముగా తెలియజేయబడుతున్నారు. సవరణ భూమి యజమానులు లేదా ప్రయోజనం గల వ్యక్తులు వారి ఏకగ్రీవం మొత్తం ఇవ్వడం జరిగింది వారి బ్యాంక్ ఖాతాల వివరాలను తప్పనిసరిగా అందించవలసి ఉంటుంది. సవరణ భూమి లేదు దిగువ సూచనాత్మక పార్సెల్‌లో దాఖలు చేయవలసిన

గ్రామం/ సర్వేలు పేరు	భూ యజమానులు /ప్రయోజనం గల వ్యక్తి పేరు	సర్వే నెం.	అతని వాటాలో భూమి విస్తీర్ణం	భూమిపై ఉన్న ఏవైనా కట్టడాలు/ చెట్లు/గోతులు బావి	హోల్డింగ్ నెం.	ఆక్రమణ/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు	బ్యాంక్ ఖాతా నెం., బ్యాంక్ శాఖ యొక్క IFSC కోడ్ వివరాలు

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలో కి.మీ. 124.900 నుండి కి.మీ. 160.113 (అర్జున్జి జగన్నాథ్ మంచిర్యాల సెక్షన్) భూమి విస్తరణలో NH 63 లో మరియు పక్కన ఉన్న చట్టం లేదా చట్టపరమైన లేదా సహజ అడ్డంకులు లేకుండా సేకరించిన భూమి విస్తీర్ణం వివరణ

ఇంగ్లీషు మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

[F. No. NHAI/PIU/MNCL/AJM/2024/3a 01/30]

అజయ్ జైన్, డైరెక్టర్.

తేదీ: మంచిర్యాల
ప్రచురణ తేదీ: 22-11-2024

https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showFileOf.cshtml?notification_id=56505&file_id=28538

సం/-
రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్
మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ కొరకు (CALA) NHAI, మంచిర్యాల (NH 63)

రేవంత్‌కు బదులుగా భట్టి!

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన ఎన్నికలే ప్రధాన ఎజెండాగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గైర్హాజరు కావడం ఆసక్తికరంగా మారింది. ఢిల్లీలో శుక్రవారం జరిగిన సమావేశాలకు తొలుత ఏఐసీసీ నుంచి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. దీంతో ఆయన రాష్ట్రంలో అధికారిక కార్యక్రమాలేవి పెట్టుకోకుండా ఢిల్లీ వెళ్లటానికి సిద్ధమయ్యారు. కానీ అనూహ్యంగా ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పిలుపు రావటం గాంధీభవన్ వర్గాల్లో హల్‌చల్ సృష్టించింది.

ఏం జరుగబోతున్నది?

మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని కాంగ్రెస్ పరిపాలన విధానం కూడా ఓ కారణం అని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలిసింది. ప్రధానంగా హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలులో ఇటు తెలంగాణ అటు కర్ణాటక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. అవే తరహా గ్యారెంటీలను కాంగ్రెస్ కూటమి మహారాష్ట్రలోనూ ప్రకటించింది. ఈ గ్యారెంటీల ప్రకటనతోనే కూటమికి దెబ్బపడ్డదని, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అధిష్ఠానం ఒక అంచనాకు వచ్చినట్టు సమాచారం. అధికారంలో ఉన్న కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, కానీ దాన్ని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమయ్యామని కాంగ్రెస్ భావిస్తున్నది. ఇది సవాల్ సమయం అని, ఎన్నికల ఫలితాలను విశ్లేషించి తక్షణమే గుణపాఠాలు నేర్చుకొని భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేయాలని ఏఐసీసీ పెద్దలు నిర్ణయించారు. ఇలాంటి కీలకమైన సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రిని వద్దని చెప్పటం పట్ల ఏం జరుగబోతున్నదనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఊపందుకున్నది.

సిద్ధరామయ్యను కూడా పిలవలేదు

విదర్భ ప్రాంతంలోని నాగ్‌పూర్, గడ్చిరోలి, చంద్రాపూర్, గోండియా, మరఠ్వాడా ప్రాంతంలోని నాందేడ్, పర్భని, వార్ధా తదితర జిల్లాలు తెలంగాణకు సరిహద్దుగా ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇవే జిల్లాలలో ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రచారం చేసిన ఒక్క నియోజకవర్గంలో తప్ప కాంగ్రెస్ పార్టీ మరెక్కడా గెలవలేదు. ఓటమికి గల కారణాల మదింపు జరుగుతున్న సమయంలో ఆయన సలహాలు ఏమీ అవసరం లేదన్నట్టుగా రేవంత్‌ను పక్కన పెట్టడం వెనుక కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఏమిటనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రేవంత్‌రెడ్డినే కాకుండా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కూడా సమావేశాలకు ఆహ్వానించలేదు. ఆయనకు బదులుగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హాజరైనట్టు తెలిసింది.

నంబరింగ్‌కు భయపడే..

ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సగటున వారానికోసారి ఢిల్లీ వెళ్తున్నారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' పత్రిక ఆయన ఢిల్లీ యాత్రలకు ఒకటోసారి.. రెండోసారి.. 29వ సారి అంటూ నంబరింగ్ ఇస్తున్నది. దీన్నే ప్రతిపక్షాలు అందుకొని ఇన్నిసార్లు ఢిల్లీ చుట్టు చక్కర్లు కొడుతున్న మీరు రాష్ట్రానికి ఎన్ని నిధులు పట్టుకొచ్చారంటూ నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాల విమర్శల నుంచి తప్పించుకోవటం కోసమే సీఎం ఢిల్లీ టూర్ రద్దు చేసుకున్నారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. పైగా ఏఐసీసీ సమావేశం ఎజెండాలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలేమీ లేవని, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన భట్టిని, అక్కడి ప్రభుత్వ ఏర్పాటులో సలహాలు సూచనలు ఇవ్వాలని ఆహ్వానించారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

రాష్ట్రంలో కొత్త పునరుజ్జీవ ఇంధన పాలసీ

- ఏడాది పాలన సందర్భంగా ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ఈ ఏడాదికాలంలో ట్రాన్స్‌కో, జెన్‌కోతోపాటు డిస్కంలలో దుబారాను తగ్గించి విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు అధిక ప్రాధాన్యమిచ్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. భవిష్యత్తు విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీని(కొత్త పునరుజ్జీవ ఇంధన విధానం) రూపొందిస్తున్నట్టు తెలిపింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విద్యుత్తురంగ విజయాలపై ప్రభుత్వం శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. తొలి ఏడాదిలో రాష్ట్రంలోని 29 లక్షల రైతుల సంక్షేమం కోసం రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్తు సబ్సిడీ భారాన్ని భరించినట్టు తెలిపింది. 200 యూనిట్లలోపు 50 లక్షల కుటుంబాలకు జీరోబిల్లులు అందించినట్టు వెల్లడించింది. 39,067 విద్యాసంస్థలకు రూ.101కోట్ల సబ్సిడీని విడుదల చేసినట్లు ప్రకటించింది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లోని 1, 2 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానించినట్టు తెలిపింది. కొత్తగా 244 కొత్త సబ్‌స్టేషన్లు నెలకొల్పుతున్నట్టు, ఐదు గ్రామాలను పూర్తిగా సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మాడల్ ప్రాజెక్టును చేపట్టినట్టు వివరించింది.

కాంగ్రెస్ పెద్దల నిర్వాకంతో దవాఖాన పాలు

- చిల్పూరు ఆలయ శాశ్వత చైర్మన్ కోసం రూ.5 లక్షలకు ఒప్పందం
- రూ.4లక్షలు ముట్టజెప్పినా పదవి దక్కని వైనం
- బ్రహోత్సవాల కమిటీ మాజీ చైర్మన్‌కు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్

జనగామ, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పెద్దల నిర్వాకంతో చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహోత్సవ కమిటీ మాజీ చైర్మన్, చిన్నపెండ్యాలకు చెందిన సీనియర్ నాయకుడు మామిడాల యాదవరెడ్డి దవాఖాన పాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. చిల్పూరు ఆలయ బ్రహోత్సవాల కమిటీ సహా శాశ్వత చైర్మన్‌గా పదవిలో కొనసాగేందుకు యాదవరెడ్డి కాంగ్రెస్ నాయకులతో రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందిర వర్గానికి చెందిన ఓ నాయకుడు అతడి నుంచి రూ.4 లక్షలు తీసుకున్నట్టు ఆరోపణలు. బ్రహోత్సవాలు ముగిసిన తర్వాత ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడంతో సీన్ రివర్సయింది. కడియం వర్గీయుడైన మాజీ ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావుకు చిల్పూరు ఆలయ శాశ్వత చైర్మన్ పదవి దక్కింది. ఈ నెల 25న శ్రీధర్‌రావు పదవీ ప్రమాణస్వీకారం చేశాడు. దీంతో యాదవరెడ్డి ఈ నెల 26న హైబీపీతో బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి దవాఖాన పాలయ్యాడు. చైర్మన్ పదవి కోసం డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పెద్దలు మోసం చేశారని యాదవరెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో ఆయనను పరామర్శించేందుకు వెళ్లాలనే నిర్ణయాన్ని కూడా పార్టీ నాయకులు వాయిదా వేసుకున్నట్టు తెలిసింది.

తహసీల్ కార్యాలయంలో
రైతు ఆత్మహత్యాయత్నం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 29: తనకు తెలియకుండా తన తండ్రి సోదరుల పిల్లలకు భూమిని పట్టా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఓ రైతు తహసీల్ చాంబర్‌లో తహసీల్దార్ ఎదుట ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మద్దూరులో శుక్రవారం చోటుచేసుకుంది. లద్నూర్ గ్రామానికి చెందిన కాసర్ల రామస్వామికి బాలమల్లు, శ్రీనివాస్, కనకరాజు ముగ్గురు కుమారులు. ఇటీవల సోదరుల మధ్య ఆస్తి పంపకాల విషయంలో గొడవలు ఏర్పడ్డాయి. రామస్వామి తన పేరిట ఉన్న 1.32 ఎకరాల భూమిని బాలమల్లు, శ్రీనివాస్ కుమారులు భానుచందర్, హరీశ్ పేరు మీద పట్టా చేసేందుకు ధరణిలో స్లాట్‌బుక్ చేశారు. పట్టాకోసం శుక్రవారం వీరంతా తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రామస్వామి చిన్నకుమారుడు కాసర్ల కనకరాజు తహసీల్ కార్యాలయానికి చేరుకున్నాడు. తనకు తెలియకుండా తన తండ్రి తన సోదరుల పిల్లల పేరిట అక్రమంగా పట్టా చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించాడు. దీనిని వెంటనే నిలిపివేయాలని తహసీల్దార్ చాంబర్‌లోకి పురుగుల మందు డబ్బాతో ప్రవేశించి, తహసీల్దార్ రహీం ఎదుటే ఆత్మహత్యకు యత్నించగా పలువురు అడ్డుకొని వారించారు. రామస్వామిని తహసీల్దార్ తన చాంబర్‌లోకి పిలిపించుకొని మాట్లాడారు. ముగ్గురు కుమారులకు సమానంగా భూమిని పట్టాచేస్తానని అంగీకరించడంతో గొడవ సద్దుమణిగింది. రిజిస్ట్రేషన్ నిలిపివేసినట్టు తహసీల్దార్ తెలిపారు.

కరెంటు తీగలు తగిలి రైతు మృతి

కృష్ణకాలనీ, నవంబర్ 29 : విద్యుత్తు తీగలు తగిలి షాక్‌కు గురైన ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం సమీపంలోని నేరెడుపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. నేరెడుపల్లికి చెందిన రైతు మేకల రవి (38) పక్క పొలం రైతులు వెంబడి సమ్మయ్య, వెంబడి శ్రీను అడవి పందుల నుంచి పంటను రక్షించుకునేందుకు చుట్టూ విద్యుత్తు తీగలు అమర్చారు. శుక్రవారం ఉదయం రవి పొలం వద్దకు వెళ్లి పంటను పరిశీలిస్తూ, అనుకోకుండా విద్యుత్తు తీగలకు తాకడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భూపాలపల్లి సీఐ నరేశ్ కుమార్ తెలిపారు.

9న ప్రజాభవన్ ముట్టడి

- గొర్రెల పంపిణీలో రేవంత్ సర్కార్ మోసం
- జీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ఫైర్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తేతెలంగాణ): గొల్లకుర్మలకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ సర్కారు వైఖరిని నిరసిస్తూ డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడికి జీఎంపీఎస్ (గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం శోచనీయమని మండిపడ్డారు. డీడీలు చెల్లించిన 80 వేల మంది గొల్లకుర్మలు రెండో విడత గొర్రెల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో గొర్రెలకు నట్టల మందు కూడా అందడంలేదని వాపోయారు. మహబూబ్‌నగర్‌లోని దక్కన్ జాతి గొర్రెల పరిశోధనాకేంద్రం భూములను ఇతర సంస్థలకు కేటాయిస్తూ మూసేసే కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడంతో సమస్యలపై ఎవరిని కలువాలో కూడా అర్థంకావడంలేదని వాపోయారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పేదలకు ప్రాధాన్యం

- అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన నివాసంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి దశలో దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేనివారు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌లో లోపాలు లేకుండా చూడాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐడీడీఎల పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు గదులను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అవకాశం కల్పించాలని సూచించారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్, ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

గప్‌చుప్‌గా 'తెలంగాణ తల్లి' విగ్రహ పరిశీలన!

- పెద్ద అంబర్‌పేటలో రూపు దిద్దుకుంటున్న విగ్రహం
- ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వెళ్లిన సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయంలో ఆవిష్కరించబోయే విగ్రహాన్ని హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేటలో ప్రభుత్వం తయారు చేయిస్తున్నది. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని ఓ వెంచర్‌లో ఏర్పాటు చేసిన షెడ్డులో శిల్పం తయారీ పనులు జరుగుతున్నాయి. స్థానిక నేతలు, మునిసిపల్ అధికారులు, ఇతరులకు సమాచారం ఇవ్వకుండా శుక్రవారం ముఖ్యమంత్రి ఒక్కరే నేరుగా అక్కడికి వెళ్లి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రెండుమూడు రోజుల్లో పనులు పూర్తవుతాయని, అనంతరం సీఎం మరోమారు విగ్రహాన్ని పరిశీలిస్తారని తెలిసింది. డిసెంబర్ మొదటి వారంలో విగ్రహాన్ని సచివాలయానికి తరలించి ఆవిష్కరణకు సిద్ధం చేస్తారు. శిల్పం చెక్కుతున్న ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు 5% ఐఆర్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగుల మధ్యంతర భృతి (ఐఆర్)ను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా బేసిక్ పే(మూలవేతనం)పై ఐదుశాతం ఐఆర్‌ను పెంచింది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థలు, సహకారసొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, వర్సిటీల్లోని బోధనేతర సిబ్బందికి ప్రయోజనం కలుగుతుంది. ఈ ఐఆర్ ఆయా సంస్థల్లో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్లకు సైతం వర్తిస్తుందని తెలిపింది. మధ్యంతర భృతి పెంచడంపై ప్రభుత్వ రంగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి జీవన్ హర్షం వ్యక్తంచేశారు.

మధ్యంతర భృతిపై హర్షం

మధ్యంతర భృతి 5 శాతం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, సభ్యులు కుమార్, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకయ్య, అనిల్‌కుమార్, అత్తార్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపాలిటీల్లో విజయోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట